ముఖ్యమంత్రి కార్యాలయము

తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-1 జనవరి 16, 2015

తెలంగాణ రాష్ట్రంలో కేజి టు పీజి విద్య అమలుకు సంబంధించి విద్యావేత్తలు, విద్యా రంగ నిపుణులతో ఈ నెల 27న సదస్సు నిర్వహించాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు నిర్ణయించారు. విద్యా శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి, విద్యా శాఖ కార్యదర్శి రాజీవ్ రంజన్ ఆచార్య, తదితరులతో సచివాలయంలో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో కేజి టు పీజి విద్యా విధానం అమలుకు సంబంధించి అన్ని వర్గాల నుంచి అభిప్రాయాలు, సూచనలు స్వీకరించాలన్నారు. ఈ నెల 27న నిర్వహించే సదస్సులో కేజీ టు పీజి విద్యా విధానం ఎలా ప్రారంభం కావాలనే విషయంలో నిర్ణయం తీసుకోవాలన్నారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతి ప్రతిబింభించేలా పాఠ్యాంశాలు రూపకల్పన జరగాలన్నారు. 1998 నుండి పెండింగులో ఉన్న డిఎస్సీ అభ్యర్థుల వినతులను సానుకూలంగా పరిష్కరించాలని, వారికి ఉద్యోగ అవకాశం కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

---

ముఖ్యమంత్రి కార్యాలయము

తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-2 జనవరి 16, 2015

హైదరాబాద్ నగరంలో ఎమ్ఆర్ ప్రాపర్టీస్‌కు కేటాయించిన స్థలం విషయంలో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు శుక్రవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. 532 ఎకరాల స్థలంలో ప్రైవేటు గోల్ఫ్ క్లబ్, సెజ్, విల్లాలు ఉన్నాయని, ఇంకా చాలా స్థలం ఖాళీగా ఉందనే విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందని వెల్లడించారు. దీనిపై పూర్తి అధ్యయనం

చేయాలని, అవసరమయితే ప్రభుత్వమే వీటిని నిర్వహించే అంశాలను పరిశీలించాలని సిఎం సూచించారు.

-----------------------------------------------

## ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-3 జనవరి 16, 2015

హైదరాబాద్ శివారులోని వనస్థలిపురంలో ఉన్న హరిత వనస్థలి జింకల పార్కును రక్షించాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లోని హరిత వనస్థలి, బొటానికల్ గార్డెన్‌లపై ముఖ్యమంత్రి సచివాలయంలో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. జింకల పార్కు స్థలం దురాక్రమణలకు గురికాకుండా ప్రహరి గోడ నిర్మించాలని, ఇన్‌స్పెక్షన్ పాత్ నిర్మించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పార్కు చుట్టు ప్రక్కల ప్రాంతంలో నివసిస్తున్న వారితో ఓ కమిటీని ఏర్పాటు చేసి పార్కును సంరక్షించాలన్నారు. జింకల పార్కు, అభివృద్ధి కోసం భువనగిరి ఎంపి బూర నర్సయ్యగౌడ్ నిధుల నుండి రూ. 50 లక్షలు కేటాయించడానికి అంగీకరించారు. నగరంలోని బొటానికల్ గార్డెన్‌ను కెబిఆర్ పార్కు మాదిరిగా అభివృద్ధి చేయాలని సిఎం అన్నారు. అక్కడ కూడా వాక్‌వే నిర్మించాలన్నారు. ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తన నిధులనుండి రూ. 50 లక్షలు కేటాయించడానికి అంగీకరించారు.

-----------------------------------------------

## ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-4 జనవరి 16, 2015

హైదరాబాద్ నగర ప్రజలు ప్రస్తుత, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని మంచినీటి సరఫరా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. సచివాలయంలో

ముఖ్యమంత్రి నగర మంచినీటి వ్యవస్థపై హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సీవరేజేస్ బోర్డు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం ఎంత నీరు తాగునీటి కోసం అవసరమవుతుందో, ఇంకా ఎంత నీరు అవసరం, భవిష్యత్తులో ఇంకా ఎన్ని అవసరం పడతాయి తదితర విషయాలను అధ్యయనం చేయాలన్నారు. కృష్ణా, గోదావరి నదుల నుండి నగరానికి నీళ్లు మళ్లించుకోవాలని, ఇందుకు అవసరమైన ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు.

-----------------------------------------------------

## ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-5 జనవరి 16, 2015

జిల్లా కేంద్రాలలో ప్రభుత్వ కార్యాలయాల సముదాయాలను నిర్మించే అంశంపై ముఖ్యమంత్రి శుక్రవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. జిల్లా కేంద్రాలలో, రెవెన్యు డివిజన్లలో ఎన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి? వాటికున్న స్థలం ఎంత? భవన సముదాయాల కోసం ఎంత స్థలం కావాలి? తదితర అంశాలను అధ్యయనం చేయాలన్నారు. ఆ భవన సముదాయల్లో కలెక్టర్ కార్యాలయం, కలెక్టర్ క్యాంపు ఆఫీసు అత్యంత ఆధునికంగా ఉండేలా డిజైన్ చేయాలని సూచించారు.

-----------------------------------------------------

సిపిఆర్ఓ టు సిఎం